క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

పెద్దవూర : మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 32 కుటుంబాలు సర్పంచ్ నులక శోభరమణారెడ్డి, మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి, కర్ణ కార్తీక్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కర్ణ దామోదర్‌రెడ్డి, గుంటుక అరుణ్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు నాగయ్య, గండి జానమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ క్కల వెంకటయ్య, తదితర నాయకులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

దేవరకొండ : పట్టణంలోని శ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ(తుల్జా భవాని) దేవాలయ నిర్మాణానికి దేవరకొండకు చెందిన వడ్ల్య వెంకటేశ్ రూ.25లక్షల విరాళం ప్రకటించారు. ఆదివారం మొదటి విడతగా రూ.లక్షల అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్ కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు నేనావత్ గోపి, రంగానాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు నివాళి

మిర్యాలగూడ టౌన్ : కమలా నెహ్రూ ఆస్పత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దాసరి శ్రీనివాస్ ఆదివారం గుండెపోటుతో మృతిచెందాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఎస్పీ, బంజారా ఉద్యోగుల సంఘం, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నాయకులు పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సంతాపం తెలిపిన వారిలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జాడీ రాజు, షెడ్యూల్ కులాల సంక్షేమ ఉద్యోగుల సంఘం నాయకులు మాడ్గుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, నాయకులు బాబురావు, అంజయ్య, బిక్షం, జయరాజు, అంజయ్య పాల్గొన్నారు.

పది లీటర్ల సారా పట్టివేత

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని అంగోతుతండా గ్రామపంచాయతీలో అక్రమంగా సారాయిని విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విక్రయదారుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, రాము, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వాడవాడలా సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామంలోని కూడలిలో చేర్చి బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. – సాక్షి, నెట్‌వర్క్


మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


త్రిపురారంలో..


పెద్దవూర: ఊట్లపల్లిలో బతుకమ్మలతో మహిళలు


వేములపల్లి : బతుకమ్మను తీసుకెళ్తున్న నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి


మిర్యాలగూడ : బతుకమ్మతో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ


నాగార్జునసాగర్‌లో..


హాలియా : హాలియాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో..


మాడుగులపల్లి : కుక్కడంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దఅడిశర్ల పల్లి : బతుకమ్మ వేడుకల్లో జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శోభారాణి

అన్ని వర్గాల చూపు బీఆర్‌ఎస్ వైపే

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్


హాలియా : మాట్లాడుతున్న నోముల భగత్

హాలియా : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బాధితుడికి ఎమ్మెల్యే భగత్ పరామర్శ

అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు ఊర అఖిల్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్ బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి సత్యం, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, వెంకన్న, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, నాయకులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లలో చేయని అభివృద్ధి తాను ఎమ్మెల్యేగా రెండున్నరేళ్లలో అంతకంటే ఎక్కువే అభివృద్ధి చేశానని బీఆర్‌ఎస్ సాగర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షకార్యదర్శులు చెన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావు, వైస్ ఎంపీపీ రామేశ్వరీ ధనుంజయ, నాయకులు చంద్రమౌళి, బొజ్జయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి


దేవరకొండ : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. ఆదివారం చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన 40మంది ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, సురేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, హన్మంతు వెంకటేష్‌గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

చందంపేట : ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలోని దసరా సందర్భంగా తుల్జా భవానీ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సర్వయ్య, ప్రవీణ్‌రెడ్డి, తిరుపతయ్య, ఎంపీపీ పద్మాహన్మానాయక్, జెడ్పీటీసీ బాలు, రుపతయ్య, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలు సీజ్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద అనుమతులు లేకుండా శనివారం బాణసంచాలు విక్రయిస్తున్న నాలుగు బాణాసంచా దుకాణాలు సీజ్ చేసినట్లు గుడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణాసంచాలు విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అనుమతులు లేకుండాబాణాసంచాలు విక్రయిస్తున్న దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

మిర్యాలగూడ టౌన్ : ఉదయపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ ఆ పార్టీ ప్లీనరీలో ప్రతి పార్లమెంట్ పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని కోరారు.

తుల్జా భవానీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

చందంపేట : తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దమునిగల్ తుల్జా భవాని ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతన అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్‌రెడ్డి, జాలె నర్సింహారెడ్డి, లోకసాని కృష్ణయ్య, ముక్కమల వెంకటయ్య, శ్రీధర్‌రెడ్డి, మాధవరెడ్డి, గడ్డం వెంకటయ్య, పూజారి జీవన్ భగత్, కిన్నెర హరికృష్ణ, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న బాలునాయక్

ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురంభీం

మిర్యాలగూడ టౌన్ : ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీం అని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కొమరంభీం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జయరాజు. అంజయ్య, కిషన్, కిషన్, భిక్షం

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో పారిశ్రామికవేత్త రంగనాథస్వామి ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాకారులకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ జగన్‌మోహన్ క్రీడాదుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు జగన్‌మోహన్ మాట్లాడుతూ దాత రంగనాతస్వామి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ యడవెల్లి నీలిమామహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనుపమానరేందర్‌రెడ్డి, వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు సైదులు, శ్యాంప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.


క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్‌మోహన్

బీజేపీతోనే సమగ్రాభివృద్ధి

పెద్దవూర : బీజేపీతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వ పథకాలను మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో మరో నలభై రోజుల్లో అవినీతి, అరాచక, కుటుంబ పాలనకు ప్రజలు గద్దె దింపబోతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహా, నాయకులు కత్తి శంకర్‌రెడ్డి, వీరేష్, రాజేష్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం

దేవరకొండ : పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. ఆదివారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తాళ్ల శ్రీధర్‌గౌడ్, నిరంజన్, బత్తుల అమర్, పిజే శాంసన్, తాళ్ల సురేష్, వాసు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న సభ్యులు









సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE

ఖమ్మం - సూర్యాపేట హైవేకి 2వ బిట్టు నాయకన్‌గూడెం చెర్వు కింద 5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. హైవే నుండి దారి కలదు. సంప్ర॥ 9848773929. [Y-784384]

Services

వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9034053557 [T-180]

Wanted

ప్రముఖ కంపెనీలో జిల్లా/మండలాల వారిగా పనిచేయుటకు కో ఆర్డినేటర్లు కావలెను. Sal: 20,000 ఆపైన, Send Resume వాట్సాప్. ✆ 7330552222. [T-1177903]

రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబికేర్ కొరకు వర్కర్స్ కావలెను, భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833 [B-1068147]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి చదివిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.